నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ బెల్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ స్టాండర్డ్ టైల్స్ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మల్లాపూర్ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ ఏఈ తెలిపారు. నాచారం టెక్‌పార్క్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ ఫార్మాఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శ్రీదేవి ఫుడ్స్, ఎస్‌పీఎం కేబుల్స్, ఐడీఏ నాచారం రోడ్డు నెంబర్ 14, రోహిజా ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రోహిజా అపార్ట్‌మెంట్స్, హరియాణా స్టీల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐడీఏ నాచారం 12,13,15, జీవీకే ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీవీ ఇండస్ట్రీస్, సీఎఫ్‌సీ లైన్, క్లాసిక్‌టైల్స్, ఐడీఏ నాచారం రోడ్డు నెంబర్ 14, నాచారం సబ్‌స్టేషన్ పరిధిలోని చందమామ, దుర్గానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చందమామా ప్రెస్‌లైన్, రోడ్డునెంబర్ 18, ఏపీ ఫుడ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణ ఫుడ్‌లైన్, రోడ్ నెంబర్ 01, 15, ఐలా కార్యాలయం నుంచి చిలుకానగర్ చౌరస్తా,, ఏపీ ఫుడ్స్ గుడిసెలు, ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు ప్రకటించారు.

సామూహిక సీమంతాలు



వెంకటాపురంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం

అల్వాల్: పోషణమాసం సందర్భంగా అల్వాల్ ప్రాజెక్ట్ సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు శనివారం వెంకటాపురంలోని ఇంద్రానగర్ కమ్యూనిటీ హాల్‌లో గర్భిణులకు సామూహిక సీమంతాలు, ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. సీడీపీవో స్వాతి, సూపర్ వైజర్ సుధకీర్తిలు హాజరై పలు సూచనలు చేశారు.

శ్రమదానం



మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 25వ డివిజన్ సాయిహిల్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి హాజరై కాలనీవాసులతో కలిసి పాల్గొని కాలనీలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించారు. కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అశ్విని పూర్ణిమ శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. చిన వినాయక కౌతం, పరమ పురుషుడు, జతిస్వరం, రామాయణ శబ్దం, బ్రహ్మాంజలి, కులుకగా నడవరో, శివాష్టకం, గణేష్ స్తుతి తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

దున్నపోతు దాడిలో రైతు మృతి



ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన పులిగిల్ల జంగయ్యయాదవ్ (68) దున్నపోతు దాడిలో శనివారం మృతి చెందాడు. జంగయ్య యాదవ్ రోజు మాదిరిగానే పశువులను మేతకు తీసుకెళ్లాడు. సాయంత్రం కాగానే పశువులను ఇంటికి తీసుకెళ్తుండగ అంకుషాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో అందులోని ఓ దున్నపోతు దాడి చేయగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు. పెంచిన దున్నపోతే ప్రాణాలు తీయడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరయ్యారు.





హబ్సిగూడ నుంచి ఉప్పల్ రహదారి పక్కన ప్రమిదలు, బొమ్మలు

మొదలైన పండుగ సందడి !

● ఆకట్టుకుంటున్న మట్టి ప్రమిదలు, బొమ్మలు ● పలు స్కూళ్లల్లో బాణసంచా కాల్చిన విద్యార్థులు

ఉప్పల్: మార్కెట్‌లో దీపావళి సందడి మొదలైంది. అనేక రకాల విద్యుత్ దీపాలు అందుబాటులోకి వచ్చినా.. మట్టి ప్రమిదలకు ప్రత్యేక స్థానం ఉంది. దీపావళి రోజున ప్రతి ఇంటా మట్టి ప్రమిదలతో దీపాలు వెలగాల్సిందే. అందుకు నగర ప్రజలు మట్టి ప్రమిదలతో పాటు మట్టి బొమ్మలపై కూడా దృష్టి సారించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తయారీదారులు మనస్సులను దోచేసే వివిధ రకాల డిజైన్లు, రంగు రంగుల బొమ్మలను అందుబాటులో ఉంచి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

ఆకట్టుకున్న డిజైన్లు..

ఉప్పల్ ఎన్‌జీఆర్‌ఐ రోడ్డులో రకరకాల మట్టి ప్రమిదలు, వివిధ ఆధునిక డిజైన్లలో అనేక రకాల మట్టి బొమ్మలు హబ్సిగూడ నుంచి ఉప్పల్ వైపు వచ్చే రహదారి పక్కన కొలువు దీరాయి. గ్రామాలకు వెళ్లే అక్కడ ఆగి బొమ్మలను మట్టి ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటు అనేక రకాల ఆటబొమ్మలు, బొమ్మల కొలువుకు వాడే మట్టి బొమ్మలు రంగురంగుల డిజైన్లతో ఆకట్టుకుంటున్నాయి. వీటితో పాటు అలంకరణకు సంబంధించిన వస్తువులు సైతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. డజన్ మట్టి ప్రమిదలు రూ.40 నుంచి రూ.50, చిన్నవైతే రూ.30 కే డజన్ ప్రమిదలు లభిస్తున్నాయి. మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ తదితర ప్రాంతాల నుంచి కళకారులు 2–3 నెలల ముందే ముడిసరకుతో వచ్చి రకరకాల రంగుల బొమ్మలను తయారుచేసి విక్రయానికి అందుబాటులో ఉంచారు. మట్టి బొమ్మలు రూ. 50 నుంచి రూ.2000 వరకు అందుబాటులో ఉన్నాయి. గతేడాతో పోలిస్తే ఈసారి మంచి గిరాకీ ఉందని చిరువ్యాపారులు అంటున్నారు.

పండుగ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..

బోడుప్పల్: ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని జేజీఆర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు అన్నారు. బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆయన పాల్గొని, టపాసులు కాల్చేటప్పుడు పలు జాగ్రత్తల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



బాణసంచా కాలుస్తున్న విద్యార్థులు

అనుమతులు తప్పనిసరి..



దుకాణాలను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

మౌలాలి: దీపావళి టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మల్కాజిగిరి జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. యాప్రాల్, డిఫెన్స్‌కాలనీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలను అధికారులు శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకుంటే తామెందుకు చలానా కట్టాలని పలువురు దుకాణదారులు అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో..

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లిలో శనివారం దీపావళి వేడుకలను బోధి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బోధి ఫౌండేషన్ నిర్వాహకులు విద్యార్థులకు ప్రమిదలను (దీపాలను) పంపిణీ చేశారు. బోధి ఫౌండేషన్ నిర్వాహకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధ నాటకం..

మల్లాపూర్: నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలను పూలతో అందంగా అలకరించారు. విద్యార్థులకు దీపావళి విశిష్టతను వివరించి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నరకాసుర వధ నాటకం పలువురిని ఆకట్టుకుంది. స్కూల్ చైర్మన్ నవనీత, ఎండీ నవీన్‌కుమార్, డైరెక్టర్ కమల , కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అక్కినేని స్వర్ణ తదితరులున్నారు.

రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్‌లే కారణం

కాంగ్రెస్ నేత పరమేశ్వర్‌రెడ్డి



బంద్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

రామంతాపూర్: హబ్సిగూడ, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో బీసీబంద్‌ను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలతో కలిసి వాణిజ్య సంస్థలు పెట్రోల్‌బంక్‌లు, సినిమా థియేటర్లను మూసివేయించారు. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, తౌఫిక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేయాలి



కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత

మౌలాలి: బీసీలకు జనాభాప్రాతిపదికన అన్ని రంగాల్లో న్యాయం చేయాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతాశేఖర్‌యాదవ్ అన్నారు. బీసీబంద్‌లో భాగంగా శనివారం జేబీఎస్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి బంద్‌లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. మోహన్‌రావు, రాము, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

మల్లాపూర్: ప్రజాకోర్టులో బీజేపీని నిలబెట్టి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడంతోనే రిజర్వేషన్ల అమలు సాధ్యమని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యప్రసాద్ అన్నారు. సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐ ఎస్ఎఫ్ సంయుక్తధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. గిరిబాబు, రాజ్‌కుమార్, మహేష్, విజయ్, అజీమ్ పాషా, వికాస్‌రెడ్డి, సురేష్, ఇంతియాజ్, సల్మాన్, బన్ని, రియాన్, అరాన్, ప్రదీప్, చందు, అతిఫ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులు

దివ్యాంగుల స్కూల్‌లో 'వెలుగులు'



కాప్రా: ఎల్లారెడ్డిగూడలోని అనురాగ్ మానసిక వికలాంగుల స్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రంగు రంగుల ముగ్గులు వేసి పూలతో అలంకరించి, బాణాసంచాలు కాల్చి విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. స్కూల్ ప్రాంగణమంతా దీపాలు వెలిగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ రామ్, బింద, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకపత్రం అందజేత



కుషాయిగూడ: కుషాయిగూడ, శివసాయినగర్ కాలనీకి చెందిన ఎంపల్లి కాంత్రి రణదేవ్ గ్రూప్–2లో లా ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించిన విషయం తెలిసిందే. శనివారం హైటెక్ సిటీ శిల్పవేదికలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ నియామకపత్రాన్ని అందుకున్నాడు. తల్లిదండ్రులు ఎంపల్లి పద్మారెడ్డి, వరలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

అయ్యప్ప నామస్మరణతో సకల శుభాలు



రామంతాపూర్: ఇందిరానగర్ రమాసహిత సత్య దేవుని ఆలయం సమీపంలోని హరివరాసనం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అయ్యప్పస్వామి, శనేశ్వరపూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శనివారం ట్రస్ట్ రీజినల్ డైరెక్టర్ కేపీ శాంత మాట్లాడుతూ.. అయ్యప్ప నామస్మరణతో అన్ని శుభాలే జరుగుతాయని తమ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రతిఏటా అయ్యప్ప దీక్ష స్వీకరించిన 53 ఏళ్లు దాటిన పలువురు మహిళలకు కన్నెస్వాములను ఉచితంగా అన్ని ఖర్చులు తమ ట్రస్ట్ భరించి ఉచితంగా శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఏటా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్, మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ట్రస్ట్ బుర్ర మహేందర్, కోశాధికారి రాజమ్మ, ఉపాధ్యక్షుడు నరసింహ, సాయిగీత, శ్రీజిత్, నంబూద్రి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సంక్షేమ సంఘాలు అభివృద్ధికి సహకరించాలి

మల్కాజిగిరి: కాలనీలు అభివృద్ధి చెందాలంటే కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకురావాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి తిరుమల్‌నగర్‌లో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిఘాకోసం సీసీకెమెరా, స్పీకర్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాలనీలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు ఇష్టానుసారంగా చెత్త పారవేయకూడదన్నారు. శ్రీనివాస్, నర్సింగరావు, శ్రీనివాస్, మనీషా, అంజయ్య, యాదగిరి, బ్రహ్మానందం తదితరులున్నారు.



ఉప్పల్ చౌరస్తాలో పోలీసులు బందోబస్తు



సైనిక్‌పురిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పలు పార్టీ నేతలు

బీసీ బంద్ విజయవంతం

ధర్నాలు, రాస్తారోకోలతో స్తంభించిన ట్రాఫిక్

● డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు ● ఇబ్బందులు పడిన ప్రయాణికులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతమైంది. ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నాయకులు ఉదయం నుంచే రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. బస్సు డిపోల్లో నుంచి బస్సులు రాకుండా కట్టడి చేశారు. దుకాణాలు, విద్యాసంస్థలను మూసివేయించారు. బస్సులు లేకపోవడంతో వివిధ ప్రాంతాల వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఆయా బస్సు డిపోల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ సహా ప్రజా సంఘాలు మద్దతు తెలపడంతో పాటు, బీసీ సంఘాలతో కలిసి ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ఆయా చోట్ల పార్టీలు, సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల బృందం



ఉప్పల్ డిపో వద్ద ధర్నా చేస్తున్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్



హెచ్‌బీకాలనీలో బైక్ ర్యాలీలో కార్పొరేటర్ ప్రభుదాస్



దర్నాలో పోలేపాక అంజయ్య, కాంగ్రెస్ నేతలు



ఉప్పల్ ఆర్టీసీ బస్ డిపో ఎదుట వరంగల్ జాతీయ రహదారిపై టైర్లకు నిప్పపెట్టి నిరసన



సైనిక్‌పురిలో జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



హెచ్‌బీకాలనీలో బీజేపీ నేతలు రాంప్రదీప్ తదితరులు



ఈసీఐఎల్ చౌరస్తాలో సీపీఎం నేతలు



ఆందోళన చేస్తున్న నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు



ఉప్పల్ చౌరస్తాలో ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ నేతలు



మల్లాపూర్‌లో ర్యాలీ తీస్తున్న బీసీ నేతలు



అల్వాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు